# సీతాకోక చిలుకలు



'పూవుల్లో దాగున్న పళ్లెంతో అతిశయం.. ఆ సీతాకోక చిలుక ఒళ్లెంతో అతిశయం' జీన్స్ సినిమాలో శివ గణేశ్ రాసిన పాట ఫ్యాషన్ డిజైనర్ రాహుల్ మిశ్రాకు అతికినట్టు సరిపోతుంది. శివ గణేశ్ రాసిన పాటకైనా, రాహుల్ మిశ్రా వస్త్రశ్రేణిపై ఆవిష్కరిస్తున్న అందాలకైనా స్ఫూర్తి ప్రకృతి రమణీయతే. వనదేవత సింగారాలన్నిటినీ దుస్తులపై ముద్రించడంలో ఆరితేరిన రాహుల్ చిన్న వయసులోనే ఎన్నో అవార్డులు గెలిచాడు. రికార్డులు సృష్టించాడు. కొత్తందాలు సృష్టిస్తూ మెప్పిస్తూనే ఉన్నాడు.



రాహుల్ మిశ్రా

పాశ్చాత్య ఫ్యాషన్ రీతులపై భారతీయ ఆత్మను అద్దడంలో రాహుల్ ఉద్దండుడు. సీతాకోక చిలుకలు, తుమ్మెదలు, హంసలు మాత్రమే కాదు.. అడవిలో దాగున్న సొంపులన్నీ వస్త్రాలపై ఇంపుగా ఒలికిస్తాడు. ప్రకృతి సోయగమే రాహుల్ ఫ్యాషన్‌లైన్. ఔట్‌ఫిట్ ఎలా ఉన్నా.. పడుగూపేకల్లో భారతీయతను ప్రతిష్ఠించడం రాహుల్ రివాజు. అందుకే ఫ్రెంచ్ ఫ్యాషన్ పరిశ్రమకు పాలకమండలిగా భావించే 'ఫెడరేషన్ ఆఫ్ హాట్ కోచర్ అండ్ ఫ్యాషన్' రాహుల్ మిశ్రాని ఆహ్వానించి అదుర్స్ అని కితాబిచ్చింది. ఈ ఒరవడే అతణ్ని ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న మూడు ఫ్యాషన్ వీక్‌లలో పాల్గొనే అవకాశం కల్పించింది.

**పల్లె నుంచి ఫ్యాషన్ రాజధానికి**

కాన్పూరుకు 50 మైళ్ల దూరంలో ఉన్న మల్వాసి అనే మారుమూల పల్లెలో పుట్టాడు రాహుల్ మిశ్రా. అమ్మమ్మ దగ్గర పెరిగిన అతను చిన్నప్పటి నుంచి పురాణ కథలు, నీతి కథలెన్నో విన్నాడు. ప్రకృతిని దగ్గరగా చూశాడు. బీఎస్సీ ఫిజిక్స్ పూర్తి చేసిన తర్వాత డిజైనింగ్ కోర్స్ చదవడం కోసం అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌లో చేరాడు. 2005లో బెస్ట్ స్టూడెంట్ డిజైనర్ అవార్డు సహా ఫ్యాషన్ పట్టా పొందాడు. తర్వాత డిజైనింగ్ ఆవి

